మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు కురవాలి

- మంత్రి సీతక్క, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- గణపసముద్రం రిజర్వాయర్, జాకారం ఊర చెరువులో చేప పిల్లల విడుదల

ములుగురూరల్ : జాకారం ఊర చెరువులో చేప పిల్లలు వదులుతున్న మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర

గణపురం/ ములుగు రూరల్, అక్టోబర్ 4 : ఈ ఏడాది చెరువులు జలకళను సంతరించుకున్నాయని, ఆ నీటిలో చేపలు వృద్ధిచెంది మత్స్యకారుల కుటుంబాల్లో సరిరులు కురవాలని మంత్రి సీతక్క, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం గణపురం మండలం గణపసముద్రం రిజర్వాయర్, ములుగు మండలం జాకారం ఊర చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర, తెలంగాణ ఫిషరీష్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్‌తో కలిసి వారు ఉచిత చేప పిల్లలను వదిలారు. వేర్వేరుగా జరిగి కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వారికి ఆదాయ వనరులు మెరుగవడంతో పాటు జలాశయాల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం 18,700(80–100ఎంఎం) సైజ్ కెట్లు, రవ్వ, మెరిగే అనే మూడు రకాల చేపల పిల్లలను చెరువులో విడుదల చేశామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు చెరువులు, కుంటలలో చేపలను పెంచడానికి సైతం కార్యారణ రూపొందించి ప్రణాళిక ప్రకారం చేప పిల్లలను పంపిణీ చేసిందని అన్నారు. వచ్చే సంవత్సరం జూలై, ఆగస్టు మాసంలో సైతం చేప పిల్లల కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. మత్స్యకారుల కోసం మండల, జిల్లా కేంద్రాల్లో భవన నిర్మాణాల కోసం కృషి చేస్తున్నట్లు సీతక్క వివరించారు. చేపల వేట కోసం వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ఎమ్మెల్యే జీఎస్ఆర్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గత సంవత్సరం వచ్చిన వర్షాలు, వరదలతో జిల్లాలో దెబ్బతిన్న రోడ్లు, ఇరిగేషన్ పథకాలకు మరమ్మతులు చేపట్టాల్సి ఉందని అందుకు రూ. 48 కోట్లు అవసరం ఉందని త్వరలోనే నిధులు మంజూరు చేపించి మరమ్మతులు చేపడతామన్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ హనుమంతరావు, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాశ్, తహసీల్దార్లు సత్యనారాయణస్వామి, విజయ్‌భాస్కర్, ఎంపీడీవోలు భాస్కర్, రామకృష్ణ, గణపురం మత్స్యకార సహకార సంఘం చైర్మన్ మల్లెవేణి రాజు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఆకుల సుభాశ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి కొంతం గణపతి, ఉపాధ్యక్షుడు గుండ్ల రాజు, సొసైటీ డైరెక్టర్లు మునిగాల రమేశ్, మల్లవేణి ఉప్పలయ్య, గుళ్ల రాజ్‌కుమార్, పల్లవేణి కృష్ణంరాజు, బండి శ్రీనివాస్, దార్ల రఘు, నాయకులు మోటపోతుల శివ శంకర్‌గౌడ్, విడిదినేని అశోక్, కొత్త వెంకన్న, లక్కం రాములు, కాల్వ రామ్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

కుటుంబ వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్‌శర్మ

కుటుంబ సభ్యుల నమోదును పరిశీలిస్తున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4 : ఎలాంటి తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వే శుక్రవారం మున్సిపల్ పరిధి 22వ వార్డులో జరుగుతుండగా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిలవ రాజయ్య, తోట సుగుణ ఇండ్ల వద్ద అధికారులు నమోదు చేస్తున్న కుటుంబ సభ్యుల వివరాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ప్రతి కుటుంబం సమగ్ర వివరాలకు సంబంధించిన షీట్ ప్రత్యేకంగా ఉండాలని సూచించారు. గణపురం మండలం బుర్రకాయలగూడెంలో 161 గృహాలు, మున్సిపల్ పరిధిలోని 22వ వార్డులో 181 గృహాల్లోని ప్రజల సమాచారం సేకరిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ అధికారులకు అవసరమైన సమాచారం ఇచ్చి సహకరించాలని సూచించారు. సర్వే 7వ తేదీ వరకు నిర్వహించి వెంటనే ఆన్‌లైన్ ప్రక్రియ చేపట్టాలని నోడల్ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారి, ఆర్డీవో మంగీలాల్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

మాట్లాడుతున్న ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, అక్టోబర్ 4 : ఎల్ఆర్ఎస్ 2020లో ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు చేసిన దరఖాస్తుల ఆధారంగా క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టాలని ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల విచారణ ప్రక్రియ నిర్వహణకు నియమించిన రెవెన్యూ, గ్రామ పంచాయతీ, ఇరిగేషన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4980మంది ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేయగా 367దరఖాస్తుల విచారణ పూర్తయినట్లు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న 4613 దరఖాస్తుల విచారణ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తులో ఎవరైనా డాక్యుమెంట్ల పోర్టల్‌లో అప్‌లోడ్ చేయనట్లయితే ప్రభుత్వం తిరిగి మరలా మొబైల్, మీ సేవ కేంద్రాల ద్వారా రిజిస్టర్ డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తుల విచారణ ప్రక్రియ నిర్వహణకు రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్‌శాఖల ద్వారా 10టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకొని విచారణ ప్రక్రియను సజావుగా, సక్రమంగా నిష్పక్షపాతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంపత్‌రావు, మహేందర్‌జీ, తహసీల్దార్ విజయ్‌భాస్కర్, ఈడీఎం దేవేందర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'లో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు

- డీఆర్డీఏ ఏపీడీ వెంకటనారాయణ
- రూ.67,611 రికవరీకి ఆదేశాలు

ప్రజావేదికలో పాల్గొన్న డీఆర్డీఏ ఏపీడీ, అధికారులు

గోవిందరావుపేట, అక్టోబర్ 4 : జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న పనుల్లో అవకతకవలు జరిగితే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని డీఆర్డీఏ ఏపీడీ వెంకటనారాయణ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమాన్ని ఎంపీడీవో జవహర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 1.4.2023 నుంచి 31.3.2024 వరకు మండలంలో జరిగిన ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.2,14, 89,095 ల పనులు చేపట్టారు. ఆ పనులను తనిఖీ బృందాలు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పూర్తి సమాచారం తెలుసుకుందని వెంకటనారాయణ తెలిపారు. ఇందులో టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు పనులకు సంబంధించిన మస్టర్లు, రికార్డులను సక్రమంగా చేపట్టకపోవడంతో రూ.67,611లను వారి నుంచి రికవరీకి ఆదేశించినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్ అధికారి సాంబయ్య, ఎస్క్యూ సీసీ కృష్ణయ్య, ఏపీవో ప్రసూన, సోషల్ ఆడిట్ ఎస్ఆర్పీ కొమురయ్య, మండల ఈసీ మనోహర్‌తోపాటు కార్యదర్శులు పలువురు పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కనిపించిన కొండచిలువ

వెంకటాపురం(నూగూరు), అక్టోబర్ 4 : మండలంలోని బీసీ మరిగూడెం డబుల్‌బెడ్‌రూమ్ కాలనీ సమీపంలో రోడ్డు పక్కన కొండ చిలువ పిల్ల కనిపించింది. రోడ్డు దాటుతున్న క్రమంలో గ్రామస్తులు ఫొటోలు తీశారు. కొంత సేపటి తర్వాత కొండ చిలువ అడవిలోకి వెళ్లిపోయింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, VADEKARI MADHUKAR S/O BALAIAH (Old Name) R/o Mallakapet, Mdl:Parkal, Hanamkonda Dist. TS., have changed my name as VADIKARI MADHUKAR S/o BALAIAH (New Name). For all my future purposes.

అమ్మబడును.
★హనుమకొండ చౌరస్తా మహేంద్ర క్లాత్ షోరూం ప్రక్కన గల్లీలో SSN Reddy కాంప్లెక్స్ నందు 1st ఫ్లోర్‌లో 3 కమర్షియల్ షట్టర్స్ అమ్మకానికి కలవు. సంప్ర|| సెల్: 8686778662.
NTW-00000

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

DASARA OFFER
★Invest 15 Lakhs and get Monthly Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516.
NT-333073

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రవీందర్‌ను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా రవీందర్

చిట్యాల, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా అల్లం రవీందర్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరకాలలోని తన నివాసం వద్ద రవీందర్‌ను సన్మానించారు. పార్టీ పటిష్టానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కర్రె అశోక్‌రెడ్డి, మడికొండ రవీందర్‌రావు, పాండ్రాల వీరస్వామి, యూత్ మండలాధ్యక్షుడు నవీన్, పిట్ట సురేశ్, దొడ్డే శంకర్, మాజీ సర్పంచులు పుట్టపాక మహేందర్, డీ నారాయణరావు పాల్గొన్నారు.

మినరల్ వాటర్ అందించడం అభినందనీయం

గోవిందరావుపేట, అక్టోబర్ 4 : మండలంలోని బుస్సాపురం గ్రామ ప్రజలకు బాల వికాస మహిళా కేంద్రం ఆధ్వర్యంలో గ్రామస్తులకు శుద్ధి చేసిన నీటిని అందించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు. శుక్రవారం ఆయన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో జవహర్‌రెడ్డి, ఏవో జితేందర్‌రెడ్డి, బాల వికాస ఎండీ మదన్‌మోహన్‌రెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ బాలమోహన్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వాసం మాధవరెడ్డి, మండల అధ్యక్షుడు వెంకటకృష్ణ, నాయకులు సోమయ్య, క్రాంతి, పన్నాల ఎల్లారెడ్డి, యాదగిరి, దేవేందర్‌రెడ్డి, శివతోపాటు పలువురు ఉన్నారు.

రెండో రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు

ములుగురూరల్/గోవిందరావుపేట/వెంకటాపురం(నూగూరు)/మంగపేట/మహదేవపూర్, అక్టోబర్ 4 : దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు అమ్మవారు భక్తులకు వివిధ అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో ప్రతిష్ఠించిన అమ్మవారు శుక్రవారం గాయిత్రి దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. మంత్రి సీతక్క అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. గోవిందరావుపేటలో గాయిత్రి దేవిగా దర్శనమిచ్చారు. చల్వాయి, పస్రా గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యాలో పాల్గొని పూజలు చేశారు. వెంకటాపురం(నూగూరు)లో గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. మంగపేటలోని శ్రీఉమాచంద్రశేఖరస్వామి ఆలయం వద్ద అమ్మవారు గాయత్రీదేవి అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహదేవపూర్ మండలంలోని గర్భగౌరీ ఆలయంతోపాటు దుబ్బగూడెంలో అమ్మవారికి అభిషేకాలు, పూజలు చేశారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న గండ్ర జ్యోతి

అమ్మవారికి గండ్ర జ్యోతి పూజలు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4 : మంజూర్‌నగర్ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మహా చండీ యాగంలో భాగంగా శుక్రవారం అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు అమ్మవారికి నిర్వహించిన హోమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గద్దెల కూల్చివేతపై బీజేపీ ధర్నా

ఏటూరునాగారం, అక్టోబర్ 4 : మండలకేంద్రంలోని వై జంక్షన్‌లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జెండాల గద్దెలను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేయడంపై బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డుపై ధర్నా చేసి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ జెండా గద్దెల కూల్చివేత కుట్రలున్నాయన్నారు. కూల్చివేత వెనుక మంత్రి సీతక్క హస్తం ఉందని ఆరోపించారు. నియోజకవర్గంలో వేరే రాజకీయ పార్టీలు ఏమీ ఉండకూడదనే ఆలోచనతో ధ్వంసం చేశారన్నారు. ఛత్రపతి శివాజీ చరిత్ర తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. గద్దెల కూల్చివేతకు పాల్పడిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం నూతన జెండా గద్దె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మృతుడి కుటుంబానికి చేయూత

టేకుమట్ల, అక్టోబర్ 4 : మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన బోయిన మధునయ్య ఇటీవల మృతి చెందిగా సిరికొండ యువసేన ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం, ఐదు కిలోల నూనె అందజేశారు. కార్యక్రమంలో యువసేన నాయకులు బోయిన రజినీకుమార్, శ్రీనివాస్, రమేశ్, రాజయ్య, ప్రేమ్‌రాజ్, నాగరాజు, కోడూరి సారయ్య, బోయిని కిష్టయ్య, రాజు పాల్గొన్నారు.

సీఐ వాహనానికి ఢీకొన్న ద్విచక్ర వాహనం

ఇద్దరికి తీవ్ర గాయాలు

చిట్యాల, అక్టోబర్ 4 : చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వాహనానికి ద్విచక్ర వాహనం ఢీ కొనగా ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల కేంద్రం శివారు వ్యవసాయ మార్కెట్ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. విధుల నిమిత్తం స్థానిక పోలీ స్టేషన్ నుంచి రామచంద్రపూర్ వైపు సీఐ మల్లేశ్‌యాదవ్ వాహనం వెళ్తున్నది. వ్యవసాయ మార్కెట్ వద్ద నాలుగు రోడ్ల కూడలి దాటుతుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనం పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే కుప్పకూలిపోయారు. కాగా, క్షతగాత్రులు టేకుమట్ల మండలం గరిమిళ్లపల్లి గ్రామానికి చెందిన పుప్పాల నర్సయ్య, విజయగా గుర్తించారు. సీఐ వాహనంలో స్థానిక సివిల్ దవాఖానకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వైద్యుల సూచనల మేరకు వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు చెప్పారు. కాగా నాలుగు రోడ్ల కూడలి వద్ద రెండు వాహనాలు అధిక వేగంగా ఉండడం వల్లే ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4 : క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి కంపెనీ, కోల్ ఇండియా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాలని సింగరేణి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హబీబ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో ఆర్జీ త్రీ ఏరియా, భూపాలపల్లి ఏరియాల మధ్య రీజినల్ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించగా జీఎం హాజరై ప్రారంభించి మాట్లాడారు. క్రీడాలు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. కబడ్డీ పోటీలో భూపాలపల్లి క్రీడాకారులు 19 పాయింట్ల తేడాతో విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి మారుతి, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేశ్, ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ ఉపాధ్యకుడు బుచ్చయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, క్రీడల గౌరవ కార్యదర్శి శ్రావణ్ కుమార్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ పర్స శ్రీనివాస్, స్పోర్ట్స్ కో–ఆర్డినేటర్ తిరుమల, కబడ్డీ కెప్టెన్ బీ గణేశ్, బాల్ బ్యాడ్మింటన్ కెప్టెన్ సురిమెళ్ల శ్రీనివాస్, ఆర్జీ –3, భూపాలపల్లి ఏరియా క్రీడాకారులు పాల్గొన్నారు.

జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా దోహదం

కృష్ణ కాలనీ, అక్టోబర్ 4 : జ్ఞానాన్ని పెంపొందించేందుకు యోగా దోహదపడుతుందని బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ అన్నారు. శుక్రవారం టీబీజీకేఎస్ కార్యాలయంలో యోగా గురువు యాసోజు మాధవాచారి ఆధ్వర్యంలో బాల బాలికలకు వ్యక్తిత్వ వికాసం నైపుణ్యతపై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. త్వరలోనే బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా సాధనకు సిద్ధమవుతున్నామని తెలిపారు. సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీశ్‌కుమార్, వేషాల రవీందర్, రమేశ్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

గ్రామస్తులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

కాళేశ్వరం, అక్టోబర్ 4 : కాళేశ్వరంలో అభివృద్ధి పనులు త్వరగా చేయాలని కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్ అన్నారు. శనివారం ఈవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం మాస్టర్ ప్లాన్, 2025లో వచ్చే మహా సరస్వతి పుష్కరాల కోసం అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. సమస్యలపై అక్కడే ఉన్న గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ, గోదావరి తీరం వద్ద బాత్‌రూమ్‌ల సమస్య ఉందని చెప్పడంతో అక్కడికి వెళ్లి పరిశీలించారు. డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం చూపనున్నట్లు చెప్పారు. గోదావరి తీరం వద్ద బాత్‌రూంలు నిర్మిస్తామని తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రహ్లాద్, ఎస్సై చక్రపాణి, ఈవో మారుతి ఉన్నారు.

డీఎస్సీ ఫలితాలు విడుదల చేయడం అన్యాయం

ములుగురూరల్, అక్టోబర్ 4 : ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా డీఎస్సీ ఫలితాలను విడుదల చేసి సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలకు అన్యాయం చేశారని ఎమ్మెస్పీ జాతీయ నాయకుడు, సీపీ రాష్ట్ర ఇన్‌చార్జి ఇరుగు పైడి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీశ్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు మడిపెల్లి శ్యాంబాబు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో శుక్రవారం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, ఎంఎస్ఎఫ్ నాయకులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలను డీఎస్సీ ఫలితాల్లో విస్మరించినందుకు నిరసనగా ఈ నెల 9వ తేదీన ములుగు జిల్లా కేంద్రంలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. రేవంత్‌రెడ్డితో తాము తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఇనుముల రామస్వామి, గుగ్గిళ్ల నరేందర్, సాగర్, గజ్జెల ప్రసాద్, వావిలాల సాంబశివరావు, మరాఠీ రవీందర్, స్వామి, చంద్రమౌళి, బలరాం, సాంబయ్య, రాము, లక్ష్మణ్, కిరణ్ పాల్గొన్నారు.

మాలలకు కొమ్ముకాస్తున్న సీఎం రేవంత్

కృష్ణ కాలనీ, అక్టోబర్ 4 : ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగానే ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి మాలలకు కొమ్ముకాస్తున్నారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సంఘాల జిల్లా ఇన్‌చార్జి అంబాల చంద్రమౌళి అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని రేవంత్ అసెంబ్లీ సాక్షిగా చెప్పారన్నారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తామని చెప్పి, మాలలకు కొమ్ముకాస్తూ డీఎస్సీ ఉద్యోగాలను భర్తీ చేయడం సిగ్గు చేటన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పడం వల్ల మాదిగలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలను తిప్పికొట్టేందుకు ఈ నెల 9న నిరసన కార్యక్రమం, 15న హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాని మాదిగలను కోరారు. ఇందుకోసం జిల్లాలోని అన్ని మండలాలకు ఇన్‌చార్జిలను నియమించారు.

జెన్కో ద్వారానే రామగుండం ప్లాంట్ నిర్మించాలి

ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న కేటీపీపీ ఉద్యోగులు

గణపురం, అక్టోబర్ 4 : రామగుండంలో జెన్కో భాగస్వామ్యంతో నిర్మించనున్న ప్రాజెక్టును సింగరేణికి అప్పగిస్తే ఉద్యమమేనని విద్యుత్ ఉద్యోగులు అన్నారు. శుక్రవారం ఉద్యోగులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడారు. రామగుండంలో జెన్కో ద్వారా నిర్వహిస్తున్న 62.5 మెగావాట్ల పాత థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని మూసివేసి దాని స్థానంలో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని సింగరేణి, జెన్కో భాగస్వామ్యంతో నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కొత్త విద్యుత్ కేంద్రాన్ని జెన్కో ఆధ్వర్యంలో నిర్మించాలని కమిటీ నిర్ణయించిందన్నారు. కార్యక్రమంలో ఇంజినీర్లు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనకు రేపు చివరి గడువు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4 : డీఎస్సీ 2024 ద్వారా సెలెక్ట్ అయిన జిల్లాలోని అభ్యర్థుల్లో ఎస్జీటీ కేటగిరీలో 393 మందిని పిలువగా శుక్రవారం వరకు 338 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను, ఎస్ఏ మిగిలిన కేటగిరీలో 188 మంది అభ్యర్థులకు 154 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించినట్లు డీఈవో రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగతా అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన శనివారం కూడా కొనసాగుతుందని చెప్పారు.

రోగితో ఉన్న మహిళతో మాట్లాడుతున్న రవీంద్రనాయక్

రోగులకు మెరుగైన సేవలందించాలి

రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంచాలకుడు రవీంద్రనాయక్

ములుగురూరల్, అక్టోబర్ 4 : మెడికల్ కాలేజీ జిల్లా ప్రభుత్వ దవాఖా న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖలు సమన్వయంతో పనిచేసి రోగులకు మంచి సేవల ను అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కు టుంబ సంక్షేమ సంచాలకుడు డాక్టర్ ర వీంద్రనాయక్ అన్నారు. శుక్రవారం సా యంత్రం ఆయన ములుగు జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ దవాఖానను సందర్శించారు. రో గుల వద్దకు వెళ్లి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వివిధ వార్డులను పరిశీలించారు. సదుపాయాలపై అడిగి తెలుసుకన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. రోగులకు మౌలిక వసతులు క ల్పించడంలో అలసత్వం ఉండవద్దని సూచించారు. మూడు శాఖలు సమన్వయంతో పనిచేసి మంచి గుర్తింపు వచ్చేలా కృషి చేయాలని ఆ దేశించారు. అనంతరం మానవ వనరుల కొరతను అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ అల్లెం అప్పయ్య, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌లాల్, ఆర్ఎంవో ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

అడవి పందిని చంపిన కేసులో జరిమానా

మంగపేట, అక్టోబర్ 4 : మండలంలోని కమలాపురం శివారు అటవీ ప్రాంతంలో ఓ అడవి పందిని వేటాడి చంపిన కేసులో నిందితులకు రూ.50వేల జరిమానా విధించినట్లు స్థానిక అటవీ రేంజ్ అధికారి షకీల్‌పాషా శుక్రవారం తెలిపారు. గత నెల 29న కమలాపురానికి చెందిన కొలిమి రమేశ్, కత్తుల భీముడు, బోయ సంపత్ అనే ముగ్గురు శివారులోని అటవీ ప్రాంతానికి వేటకు వెళ్లారు. ఓ అడవి పందిని చంపారనే విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందితో అటవీ ప్రాంతానికి వెళ్లి నిందితులను, వారి వద్ద పంది మాంసాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. తదుపరి చర్యల నిమిత్తం అటవీశాఖ ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. ఈ క్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నిందితులకు రూ.50వేల జరిమానా విధించినట్లు రేంజ్ అధికారి వివరించారు.

ధాన్యం కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలి

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4 : వరి కోతల ప్రారంభాన్ని బట్టి ధాన్యం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీవోసీ కార్యాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో 1,05,650 ఎకరాల్లో వరి సాగు అయిదని, సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు 300 కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన గన్నీసంచులు, ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు, తేమ నిర్ధారణ యంత్రాలకు ప్రతిపాదనలు పంపాలని మార్కెటింగ్ డీఎంకు సూచించారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జిలకు ముందుగానే శిక్షణ తరగతుల నిర్వహణకు షెడ్యూల్ తయారు చేయాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి ప్రత్యేకంగా నంబర్లు వేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పౌరసరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల సంస్థ డీఎం రాములు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, సహకార అధికారి వాలియా నాయక్, మార్కెటింగ్ డీఎం కనక శేఖర్, పరిశ్రమల శాఖ జీఎం సిద్దార్థరెడ్డి, డీఆర్డీఏ డీపీఎం రవి, ఈడీఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

మున్సిపల్ వార్డుల అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 4 : మున్సిపల్ పరిధిలోని వార్డులన్నింటినీ సమానంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం 14, 17, 29, 23, 25 వార్డుల్లోని జంగేడు, సుభాష్‌కాలనీ, రాజీవ్‌నగర్, కారల్ మార్క్స్ కాలనీల్లో టీయూఎఫ్ఐడీసీ నిధులతో ఫేజ్ –4 కింద రూ.1.39 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమాల్లో అధికారులు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

మల్హర్, అక్టోబర్ 4 : మండలకేంద్రం తాడిచెర్ల ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యాధికారి మధుసూదన్ తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. టార్గెట్లను సిబ్బంది నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కొంరయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు శ్రీదేవి, ప్రమోద్, డీపీవో చిరంజీవి, డీడీఎం మధుబాబు పాల్గొన్నారు.

బతుకమ్మలతో ప్రధాన న్యాయమూర్తి సూర్యచంద్రకళ, జడ్జి సౌఖ్య, సిబ్బంది

బతుకమ్మ సంబురాలు

ములుగు బార్ అసోసియేషన్, వాజేడు పీహెచ్‌సీలో వేడుకలు

ములుగురూరల్/ వాజేడు, అక్టోబర్ 4 : ములుగు జిల్లా కోర్టు ప్రాంగణం, వాజేడు పీహెచ్‌సీ ఆవరణలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.వి.పి.సూర్యచంద్రకళ ముఖ్య అతిథిగా హాజరై సిబ్బందితో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి రామమోహన్‌రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జె సౌఖ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వినయ్‌కుమార్, జనరల్ సెక్రటరీ సునీల్‌కుమార్, పీపీ శ్యామ్‌ప్రసాద్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు. వాజేడు పీహెచ్‌సీలో వైద్యాధికారులు, సిబ్బంది కలిసి తీరొక్క పూలతో బతుకమ్మలు పేర్చి ఆడిపాడారు. అనంతరం గోదావరిలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయ, వైద్యాధికారులు మహేందర్, జ్ఞానస, హెల్త్‌సూపర్ వైజర్ కోటిరెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాజేడు పీహెచ్‌సీ వద్ద బతుకమ్మ సంబురాల్లో వైద్యాధికారులు, సిబ్బంది